# ఉమ్మడి అనంతపురం జిల్లా సాగునీటిపై ఐక్య పోరాటాలు

- సీఎం చంద్రబాబును కలవాలని సమస్యలు నివేదించాలని నిర్ణయం
- మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు
- సాగునీటిపై సిపిఎం చర్చా వేదికలో తీర్మాణాలు


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గేయానంద్

**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో**
ఉమ్మడి అనంతపురం జిల్లాలో జిల్లా సాగునీటి వనరుల అభివృద్ధి కోసం జిల్లా మేధావులు, మీడియా ప్రతి నిధులతో స్థానిక ఎన్జీఓ హోంలో శనివారం సిపిఎం చర్చా వేదిక నిర్వహించింది. సాగుఈనటి సమస్యల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా కలిసివచ్చే పార్టీలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, ఇతర వర్గాలతో కలిసి పాలక ప్రభుత్వపంఐ ఒత్తిడి తెచ్చే విధంగా ఐక్య పోరాటాలు నిర్వహజంచాలని సమావేశం నిర్వహించింది. సాగునీటి సమస్యలపై జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలను కలిసి వివరించాలని సమావేశంలో వ్యక్తులు అభిప్రాయపడ్డారు. సిపిఎం నేతలు రాంభూపాల్, నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ చర్చా వేదికలో ఈ క్రింది తీర్మాణాలు ఆమోదించారు. తీర్మాణాలు ఇలా ఉన్నాయి.. హెచ్ఎల్సీ ఆధునీకరణ పనులు సంవత్సరంలోపు పూర్తి చేయాలి, తుంగభద్ర డ్యాంకు కొత్తగేట్లను అమర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరపాలి, 6,300 క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలి, పంట కాల్వలు నిర్మాణం చేపట్టాలి, బైరవానితిప్ప ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు ఇవ్వాలి, యాడికి కాల్వ పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలి, సుబ్బరాయసాగర్ రిజర్వాయర్‌కు నీరు విడుదల చేయాలి, పిఎబిఆర్‌కుడికాలువ ద్వారా చెరువులు నింపాలి, చెరువులు కుంటల పరిరక్షణ సంవత్సరం ప్రణాళిక రూపొందించి నిధులు కేటాయించాలి. చర్చ వేదికలో భవిష్యత్ కార్యచరణ ఇలా తీర్మానించారు. వాటి వివరాలు ఉన్నాయి. ఈ నెల చివరిలోపు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిని కలిసి బడ్జెట్ ప్రతిపాదనల్లో జిల్లా సాగునీటి పనుల కోసం నిధులు కేటాయించానలి కోరడం, వచ్చే నెల మొదటి వారంలో జిల్లాలోని ఎంఎల్ఏ, ఎంపిలను కలిసి వినతిపత్రం ఇవ్వడం, వచ్చే నెల మొదటి వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని జిల్లా మేధ్రావులు, మీడియా ప్రతినిధుల బృందం కలవడం, రైతులతో ప్రాజెక్టు వారీగా కమిటీలు వేయడం చర్చ వేదికలో రాజకీయ పార్టీలు, ప్రజా రైతు సంఘాలు, మేధావులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. చర్చ వేదికలో పాల్గొన్న వారిలో వి.రాంభూపాల్, డాక్టర్ గేయానంద్, ఎస్ఎం.బాషా, మానవ హక్కుల వేదిక చంద్రశేఖర్, సత్యబోస్, భానుజా, వికె.రంగారెడ్డి, లాయర్ అబ్దుల్ రసూల్, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, గోవిందరాజులు, శ్రీనివాసరావు, భోగేశ్వర్‌రెడ్డి, రాహుల్, తిరుపాల్, ప్రభాకర్ ఫర్టిలైజర్ ప్రభాకర్‌రెడ్డి, ఓ.నల్లప్ప, బాలరంగయ్య, నాగేంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణ మూర్తి, రామిరెడ్డి, ఆర్‌వి. నాయుడు, నాగమణి, చంద్రిక, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సాయంత్రం 4 వరకు డాక్టర్లు డ్యూటీ చేయాలి

- రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించండి - జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్


సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

**హిందూపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
హిందూపురం జిల్లా స్థాయి ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ తిపేంద్రనాయక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ లింగన్న, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, ఆర్ఎంఒ దేవిడ్, కమిటీ మెంబర్లు ప్రభుకుమార్, విద్యాసాగర్, శ్రీదేవి, లక్ష్మీనరసింహ, ఎన్‌టిఆర్ వైద్య సేవ ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ శ్రీదేవి, పెనుకొండ ఆర్డీఒ ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనేక పనులకు ఈ రోజు ఆమోదించడం జరిగిందని ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అత్యవసర చికిత్స విభాగంలో వైద్యులు సిబ్బంది 24/7 విధులు నిర్వహించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని తెలిపారు. ఈ కమిటీ భేటీ ప్రతి రెండు నెలల్లో నాలుగో శుక్రవారం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌టిఆర్ వైద్య సేవలు, స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా ఇంకా మెరుగ్గా సేవలు అందించాలన్నారు. శిశు మాతృ మరణాలు తగ్గించే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఒపి మరియు ఐపి సేవలు మెరుగుపరచాలన్నారు. చిన్నచిన్న జబ్బులకు అనవసరమైన రిఫరెన్స్ చేయడకుండా జిల్లా ఆసుపత్రిలోనే వైద్యం అందించే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌ను సివిల్ వర్క్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నూతన భవనాన్ని వచ్చే ఏడాది మార్చి నెల నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే కూడా ఆసుపత్రి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలపడం జరిగిందన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ఈ రోజు సమీక్ష సమావేశంలో పలు పనులకు ఆమోదం లభించడం జరిగిందని తెలిపారు. కమిటీ మెంబర్లు కూడా ఆసుపత్రిని నిరంతరం సందర్శించి ప్రజలకు మెరుగైన వైద్య సేవల గురించి మీ నుండి సలహాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వివిధ శాఖల సిబ్బంది, హెడ్ నర్సులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


మాత శిశు సంరక్షణ కేంద్రం పరిశీలిస్తున్న కలెక్టర్

# నాయినపల్లి క్రాస్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- అక్కడికక్కడే ప్రాణాలు వదిలిన కారులోని వ్యక్తులు
- చనిపోయిన వారందరూ అనంత ఇస్కాన్ టెంపుల్ పూజారులు


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇస్కాన్ టెంపుల్ పూజారులు


కారులో ఇరుక్కున్న వారిని బయటికి తీస్తున్న పోలీసులు

**శింగనమల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
అనంతపురం జిల్లా శింగనమల మండల పరిధిలోని నాయినపల్లి క్రాసింగ్ సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం నుంచి తాడిపత్రికి వెళ్తున్న లారీ, తాడిపత్రి నుంచి అనంతపురంకు వస్తున్న కారును ఢీ కొన్న సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న అందరూ అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే సిఐ కౌలుట్లయ్య, ఎస్ఐ శరత్ చంద్ర ప్రమాద స్థలానికి చేరుకుని ప్రజల సహకారంతో కారులో ఇరుక్కున్న మృతదేహాలను బయటికి తీశారు. అయితే కారు డ్రైవర్ బలంగా ఇరుక్కుపోవడంతో ఆయనను తీయడానికి ప్రజలకు సాధ్యం కాకపోవడంతో పోలీసులు జేసిబి సహాయంతో బయటకు తీశారు. అనంతరం మృతదేహాలను పరిశీలించి వారందరూ జిల్లా కేంద్రంలోని ఇస్కాన్ టెంపుల్‌కు చెందిన వారిగా గుర్తించారు. తాడిపత్రిలో ఇస్కాన్‌నగర సంకీర్తనకు వెళ్లి తిరిగి అనంతపురం వస్తుండగా ఈ రోడ్డు ప్రమాదంకు గురైనట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు సంతోష్, షణ్ముక్, వెంకన్న, శ్రీరామ్, ప్రసన్న, వెంకిలు ఉన్నారు. రోడ్డు ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన స్థలానికి ఎఎస్పి రమణమూర్తి, రూరల్ డిఎస్పీ వెంకటేషులు విచ్చేసి పరిశీలించారు. అనంతరం వారి మృతదేహాలను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గత రెండు రోజుల క్రితం అదే ప్రాంతంలో సోదనపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనను మరువకనే ఈ సంఘటన జరగడంతో ప్రజలందరూ ఆరు లైన్ల విస్తీర్ణ పనుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని పేర్కొంటున్నారు.



కారును ఢీ కొన్న లారీ దృశ్యం

## తిరగబడిన బతుకు బండి..!

- కూలీల ఆటోను ఢీ కొట్టిన కారు
- ఒకరు మృతి.. 15 మందికి తీవ్రగాయాలు

4 లో

# ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి, హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్‌హాల్‌లో శనివారం వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన ఎస్టాబిష్మెంట్ యాక్ట్ 2002, రూల్స్ 2007 జిల్లా స్థాయి సలహా కమిటీ జిల్లా రిజిస్టరింగ్ అథారిటీ కమిటీ సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఆసుపత్రి నిర్వాహకులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం వైద్య ఆరోగ్యశాఖలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల అసోసియేషన్స్ ఆప్నా, ఐఎంఏ డాక్టర్స్ జిల్లాలోని కొన్ని గ్రామాలను దత్త తీసుకోవాలని, స్త్రీలు, చిన్నపిల్లలకు వైద్య సేవలు అవసరమైన గ్రామాల్లో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు గుర్తించిన ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కమిటీకి సంబంధించి ఒక వాట్సాప్ గ్రూపును తయారు చేయాలని, దానిలో కమిటీ సభ్యులు సూచనలు, సలహాలు ఒకరికొకరు చర్చించుకుని జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. ఆసుపత్రుల్లో డిస్‌ప్లే బోర్డులు వుంచాలని, అందులో సమయం, డాక్టర్ చదివిన సర్టిఫికెట్ల వివరాలు, ఎన్ని రూమ్స్, బెడ్స్, వాష్‌రూమ్స్, ఆసుపత్రికి సంబంధించిన తదితర అంశాలు వుండేలా చూడాలన్నారు. జిల్లాలోని 528 ఆసుపత్రులకు సంబంధించి పూర్తి వివరాలు తెలియచేయు విధంగా ఎక్స్‌ఎల్ షీట్‌లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు సమిష్టిగా కృషి చేసి జిల్లాలోని ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నిలవాలని మెరుగైన సేవలు అందించాలని మహిళలు, శిశువుల వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే విధంగా చూసి అనంతపురం జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీకృష్ణ, ఆప్నా ప్రెసిడెంట్ డాక్టర్ విజయకుమార్, డాక్టర్ థామస్‌రెడ్డి, డాక్టర్ శ్రీనాథ్, ఆర్డీటి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవిప్రసాద్‌రావు, లీగల్ అడ్వైజర్స్ రామ్‌కుమార్, కన్స్యూమర్ ఫోరం కృష్ణమూర్తి, ఎన్‌జిఒ భానుజా, జిల్లా సమైక్య అధ్యక్షులు పాకుంబి, ఉపాధ్యక్షులు రాధమ్మ, వైద్యశాఖ డెమో త్యాగరాజు, ఆరోగ్య విద్య అధికారి గంగాధర్, ఆరోగ్య బోధకులు వేణు, విజయ్‌కుమార్, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్ కుటుంబంపై సీయం చంద్రబాబు వ్యాఖ్యలు అనైతికం..!

- వై.ఎస్ కుటుంబ అంతర్గత విషయాలను వదిలి పాలనపై దృష్టి పెట్టాలి
- హామీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేయడం మానుకోవాలి
- వై.ఎస్.జగన్, షర్మిల ఆస్తుల పంపకాలు వారి వ్యక్తిగతమని గ్రహించాలి
- ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి


వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
మాజీ సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఆయన చెల్లెలు వై.ఎస్.షర్మిల ఆస్తి పంపకాలు పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని దాని గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తావించడం అనైతికమని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన వజ్రకరూరు మండలంలోని తన స్వగ్రామం కొనకొండ్లలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి కుటుంబంలోనూ ఆస్తుల పంపకాలలో తగాదాలు వస్తూ ఉంటాయని ఇది సర్వసాధారణ విషయమని ఇలాంటి విషయాన్ని తన యొక్క పరిపాలనపై ప్రజల దృష్టి మరల్చడానికి చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలు డైవర్షన్ పాలిటిక్స్‌కు అద్దం పడుతున్నాయన్నారు. గత మూడు, నాలుగు రోజుల నుంచి టీడీపీ వారు నానా హంగామాచేసి చెప్పిన బ్రేకింగ్ న్యూస్ ఏమిటంటే..షర్మిల తన ఆస్తుల పంపకం గురించి తన అన్నకు రాసిన ఉత్తరమని ఎద్దేవా చేశారు. అది రాష్ట్రానికి, ప్రజలకు అంత ముఖ్యమా అని ప్రశ్నించారు. అలివికాని హామీలను ఇచ్చి అధికారం చేపట్టి చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయడం గూర్చి ఆలోచించకుండా కుటుంబాల అంతర్గత విషయాల్లోకి తొంగిచూడటం అనైతికమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇప్పటివరకు ఒక్క పింఛన్ మొత్తం పెంచడంతప్ప మరే ఇతర హామీల గూర్చి పట్టించుకోవడంలేదని చంద్రబాబును ప్రజలు నిలదీస్తున్నారన్నారు. ఒకసారేమో ప్రకాశం బ్యారేజీ కూల్చడానికి పడవలు వదిలారంటూ, మరొకసారేమో తిరుమల శ్రీవారి లడ్డులో కల్తీ చేశారంటూ, ఇప్పుడేమో వై.ఎస్ కుటుంబ వ్యక్తిగత విషయాలను ప్రస్తావించడం దారుణమన్నారు. అనవసరమైన విషయాలపై దృష్టి పెట్టడంమాని ప్రజా సంక్షేమం కొరకు మీరిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి మాట నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందా లేదా అని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రశ్నించారు. తల్లికి వందనం, చేయూత, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు 1,500 రూపాయలు ఇస్తామన్న హామీల ఊసే లేదని విమర్శించారు. అకాల వర్షాలు వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతే ఇంతవరకు సహాయక చర్యలు చేపట్టలేదని వాపోయారు. చంద్రబాబు చెప్పేదొకటి చేసేదొకటని ఆయన పరిపాలనలో డొల్లతనం బయటపడకుండా ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని లేవనెత్తడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు. షర్మిలను జగన్ పార్టీ కోసం వాడుకొని వదిలేశారని చంద్రబాబు విమర్శలు చేస్తున్నారని మరి జూనియర్ ఎన్టీఆర్‌ను పార్టీ కోసం వాడుకొని కనీసం సభ్యత్వం కూడా ఇవ్వలేదని అందుకే ఆయన పార్టీను వీడారని అన్నారు. ఇప్పటికీ కూడా నందమూరి తారక రామారావు కుటుంబ సభ్యులను నీ యొక్క అవకాశావాద రాజకీయాల కోసం వాడుకుంటూ వదిలేస్తున్నావు కదా ఇది మీకు ఎంత వరకు సమంజసమో సమాధానం చెప్పాలన్నారు. మీ సొంత లాభం కోసం మనుషులను ఎలా వాడుకుంటారో మీ తోడళ్లుడు ఏకంగా పుస్తకమే రాసిన విషయాన్ని మర్చిపోరాదని గుర్తు చేశారు. వాడుకోవడం, వదిలేయడం చంద్రబాబు నైజమని అలాంటి వ్యక్తి నేడు నీతులు చెబుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆస్తులను కుటుంబ సభ్యులకు పంచివ్వడంలేదని చెబుతున్న చంద్రబాబు మీ హెరిటేజ్‌లో మీ తోబుట్టువులకు ఎంత వాటా ఇచ్చారో బహిర్గతం చేయాలన్నారు. ప్రతిఒక్క కుటుంబంలోనూ ఏదోఒక సమస్య ఉంటుందని దాన్ని విమర్శిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ పబ్బం గడుపుకోవడాన్ని మాని ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, ఎం.వి.రమణయాదవ్, నెరమెట్ల తిప్పారెడ్డి, వి.రమణారెడ్డి, సోమర జయచంద్రనాయుడు, జయేంద్రరెడ్డి, శంకర్‌రెడ్డి ఆమిద్యాల చెన్నబసన్నగౌడ్, శివలింగ, తిరుపాల్ యాదవ్, బోయ రాంబాబు, దిద్దేకుంట సూరి, మహాలింగ, రామచంద్ర, లాలెప్ప, గురుస్వామి, కేశన్న, ముష్టూరు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సొంత తల్లి, చెల్లి కంట్లో నీళ్లు తెప్పిస్తున్న జగన్

- జగన్ వ్యవహార శైలిపై ప్రజలంతా తప్పు బడుతున్నారు
- కుటుంబ సమస్యలను పరిష్కరించలేని వ్యక్తి నాయకునిగా రాష్ట్రాన్ని ఎలా పాలిస్తాడు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేక ందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను అరెస్టు అవుతాన్న విషయం జగన్‌కు స్పష్టంగా తెలుసుకాబట్టే ఇతరులపై నిందలు వేస్తున్నారన్నారు. జన్మనిచ్చిన తల్లి తోడబుట్టిన చెల్లిపట్ల వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. నవమాసాలు మోసిన తల్లి రక్తం పంచుకుని పుట్టిన చెల్లికి కంట్లో నీళ్లు తెప్పిస్తున్నారని, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగన్‌ను నమ్మితే నిండా ముంచేస్తారని జగన్ వ్యవహార శైలిపై రాష్ట్ర ప్రజలంతా తప్పు పడుతున్నారన్నారు. జగన్ అండ్ పోటరీ మాట్లాడే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కుటుంబ సమస్యను పరిష్కరించలేని వ్యక్తి రాష్ట్రాన్ని నాయకుడిగా ఎలా పాలిస్తాడని ప్రశ్నించారు. ఐదేళ్లలో ప్రజలు ఒక్క ఛాన్స్ పేరుతో అధికారాన్ని కట్టబెడితే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ వ్యవహార శైలి నచ్చకే ప్రజలు 2024 ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని కేవలం ప్రతిపక్ష హోదాకూడా దక్కకుండా 11 సీట్లకు పరిమితం చేశారని ఎమ్మెల్యే స్పష్టం చేశారన్నారు. జగన్‌కు తల్లి, చెల్లిపై ఏ మాత్రం ప్రేమాభిమానాలు ఉన్నా తన తండ్రి రాయించిన ఆస్తుల హక్కులను వెంటనే పంచాలన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

02ATP27_02ATP27.qxd 26-10-2024 PM 10:40 Page 1



## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన వైసీపీ నేతలు

**- శ్రీఆంజినేయస్వామి ఆలయం అభివృద్ధి కోసం రూ.50 వేల విరాళం**

**శెట్టూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ఎమ్మెల్యేకు స్వాగతం పలకుతున్న టిడిపి నేతలు

మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు మండలతంలోని వైసీపీ నాయకులు శనివారం స్వాగతం పలికారు. ముందుగా దుశ్శాలువాతో సత్కరించి శ్రీఆంజినేయస్వామి ఆలయానికి రమ్మని ఆహ్వానించారు. పార్టీలతో సంబంధం లేకుండా వారి ఆహ్వానం మేరకు టిడిపి నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం అభివృద్ధికి సహకరించాలని కోరగా స్పందించి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తక్షణమే రూ.50వేలు విరాళంగా అందించారు. మున్ముందు ఆలయం అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, శెట్టూరు మాజీ సర్పంచు వీరభద్రప్ప, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచు జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సభ్యునిగా ఎన్నిక

**బెలుగుప్ప, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



రామ్మోహన్ చౌదరి

బెలుగుప్ప మండల పరిధిలో ఆవులన్న సర్పంచు రామ్మోహన్ చౌదరి జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈనెల 29లో త్రైమాసిక కమిటీలో 2024-25 సంవత్సరంలో ప్రభుత్వం అందించే పథకాలపై ప్రణాళికలు, గ్రామాలలో ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా జిల్లాలో సర్పంచు రామ్మోహన్‌చౌదరి ఎన్నిక కావడం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ టీచర్ మృతి

**కంబదూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండలంలోని ఒబగానపల్లి గ్రామంలో రిటైర్డ్ టీచర్ గౌని తిమ్మయ్య గత రాత్రి అనారోగ్యం కారణాలతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి ఆ గ్రామానికి వెళ్లి, తిమ్మయ్య మృత దేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ మనోధైర్యాన్ని కల్పించారు. గ్రామంలో గౌని తిమ్మయ్య చేపట్టిన పలు సామాజిక సేవలను కొనియాడారు. రాజకీయంగా, సామాజికంగా చైతన్యం చెందడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**శెట్టూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న

తెలుగుదేశం పార్టీ రాజకీయాల కోసమే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పని చేస్తుందని అందులోభాగం గానే దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీ తీసుకోలేని నిర్ణయంతో కష్టపడిన కార్యకర్త కుటుంబాలను ఆదుకోవడం కోసం 100 రూపాయలతో సభ్యత్వం చేసుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం శెట్టూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ.. ప్రతి టిడిపి కార్యకర్త విధిగా 100 రూపాయలతో కట్టి సభ్యత్వం నమోదు చేసుకుంటే 5 లక్షల రూపాయల భీమా వర్తిస్తుందని, అలాగే మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు తెలుగుదేశంపార్టీ ఇచ్చేలా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ముందు చపుతో ఆలోచించి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గురుప్రసాద్, మాజీ కొప్షన్ నెంబర్ అబ్దుల్ రజాక్, పెరుగుపాళెం, సర్పంచు తీన్మార్ తిమ్మరాజు, మంగంపల్లి కుబేర్ యాదవ్, చింతర్లపల్లి సర్పంచు చెన్నకేశవులు, లక్ష్మంపల్లి, మాజీ సర్పంచు మరి స్వామి, సోమనాథ, గౌని బుజ్జన తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జికు మరమ్మత్తుల పనులు

**కంబదూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



తాత్కాలిక బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మండలంలో ఇటీవల కురిసిన వర్షాల ధాటికి జల్లిపల్లి మీదుగా మేళ్లకుంట కంబదూరుకు వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జి తెగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన వెంటనే తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు శరవేగంగా మరమ్మత్తుల పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిడిపి కార్యకర్తకి సంతాపం

**బ్రహ్మసముద్రం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

మండలం గొంచిరెడ్డిపల్లి గ్రామంలో పూజారి గోవిందప్ప (67) శనివారం ఉదయం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని మృతదేమానికి మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపిపి మంజులవనరు స్వామి, డీలర్ లక్ష్మన్న, బోయ గోవిందు, హరిజన వెంకటేషులు, బోయ నాగరాజు బోయ గోవిందప్ప మజ్జిగ ర ఆమన్న, బోయ మల్లికార్జున బోయనగేష్‌స్వామి గ్రామస్థాయి టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే తెదేపా ధ్యేయం

**బ్రహ్మసముద్రం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

మండలంలోని గొంచిరెడ్డి పల్లి గ్రామంలో శనివారం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాము లు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీ రాములు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు రూ.100 చెల్లించి సభ్యత్వాలు నమోదు చేసుకోవాలని కోరారు. సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షలు భీమా వర్తిస్తుందని, అలాగే మట్టి ఖర్చులు కింద రూ.10వేలు ఇచ్చేలా టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మంజులవన్నూరుస్వామి, క్లస్టర్1-ఇన్‌చార్జ్ అంకె ఓబులేసు, డీలర్ బోయ లక్ష్మన్న, నాయకులు గోవిందు, వెంకటేష్, రామప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## శెట్టూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న గొల్ల గోవిందరాజులు ఆత్మహత్య

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

పట్టణంలో ఎర్రనేల వీధి సరో జా కాంపౌండ్‌లో ఉంటున్న ఉపాధ్యాయుడు గోవిందరాజులు (52) అతని భార్య రమణమ్మ 40 అతనికి ఒక కుమారుడు, ఒక క ఉమార్తె ఉన్నారు. శెట్టూరుమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. గోవిందరాజులు కుటుంబ సభ్యులు వివరాల మేరకు సంకల్ప స్మార్ట్ ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడేవాడని తన తోటి ప్రధాన ఉపాధ్యాయులతో ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం అప్పులు చేశ్వాడని అప్పులు కట్టలేక మనస్థాపానికి గురైన గోవిందరాజులు నిన్నటిరోజు రోజువారిగా శెట్టూరు ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించడానికి వెళ్లాడు. అప్పుల ఒత్తిడితో మనస్థాపానికి గురైన గోవిందరాజులు మల్లాపురం రహదారి గ్యాస్ గోడౌన్ సమీపంలో బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. పోలీసులకు సమాచారం అందించారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి మెంబర్గా ఆరుద్ర శ్రీనివాసులు

**తనకల్లు, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



ఎస్సీ, ఎస్టీ మార్నింగ్ కమిటి మెంబర్ ఆరుద్ర శ్రీనివాసులు

తనకల్లు మండలం గందోడివారిపల్లికి చెందిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటిగా కలెక్టర్ చైతన్య వారి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. కలెక్టర్‌కు ఎంతో రుణపడి ఉన్నామన్నారు. గతంలో చేసిన సర్వీస్ మంచి అనిపించుకుని నాకు మరలా అవకాశం కల్పించినందుకు దీనికి సహకరించిన సోషల్ డిపార్ట్మెంట్ యాజమాన్యానికి నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ మీరు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చి తప్పకుండా న్యాయం చేస్తానని పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటి మెంబర్ చెరుకూరి గంగులయ్య

**తనకల్లు, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



అధికారుల చేతుల మీదుగా ఆర్డర్ కాఫీ తీసుకుంటున్న చెరుకూరు గంగులయ్య

తనకల్లు మండలం మార్కూరు వాండ్లపల్లికి చెందిన(ఎస్సీ,ఎస్టీ విలేజ్ మేటనింగ్ కమిటి మెంబర్)గా చెరుకూరి గంగులయ్య అను సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ ఎంపిక చేశారు. ఆర్డర్ కాఫీ కూడా వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా చెరుకూరి గంగులయ్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలకు సేవచేసే ఇంత గొప్ప అవకాశం కల్పించిన జిల్లా కలెకన్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి నా కర్తవ్యాన్ని నేను నెరవేరుస్తానని, నా మీద నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన కలెక్టర్‌కి మరొక్కసారి ధన్యవాదములు(పిఓఏ 1989)సమస్యలపైన నిరంతరం కృషి చేస్తూ సమస్యలు పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామన్నారు. జిల్లాలో మొత్తం 7మందికి ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## లేపాక్షిలో ఉచిత గుండె వైద్యశిబిరం

**-150 మందికి వైద్యపరీక్షలు**

**లేపాక్షి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్

మండల కేంద్రం లో పాక్షి లోని ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉచిత గుండె శిబిరాన్ని నిర్వహించారు. హిందూపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు లోకేష్ సహాయ సహకారాలతో జరిగిన వైద్య శిబిరంలో రోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నా రు. ఈ గుండె వైద్య శిబిరం అనంతపురంలోని మార్క్ ఆసుపత్రి వారి సౌజన్యంతో వైద్యులు నాగరాజు, ఆర్గనైజర్ వినోద్‌కుమార్‌ల ఆధ్వర్యం లో రోగులకు వైద్యపరీక్ష లు నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 156 మంది పాల్గొన్నారు. వారికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఇందులో 25 మందికి గుండె ఆపరేషన్ల కోసం ఎంపిక చేసినట్లు డాక్టర్లు తెలిపారు. వారికి ఆరోగ్యశ్రీ ద్వారా గుండె ఆపరేషన్లు నిర్వహించను న్నట్లు నిర్వాహకులు లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా టిడిపి మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనందకుమార్, జనసేన హిందూపురం మండల, పట్టణ అధ్యక్షులు చక్రవర్తి, కొల్లకుంట శేఖర్, నరేష్, మల్లికార్జున, టిడిపి నాయకులు, బిజెపి నాయకులు బద్రి, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జనసేన ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ నాయకులు కలిసి ప్రజలకు జరుగుతున్న చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## టపాసులు దకాణాలు పెట్టేందుకు స్థలాన్ని పరిశీలించిన సీఐ వెంకటరమణ

**కణేకల్లు, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

దీపావళి పండుగ సందర్భంగా టపాసులు దకాణాలు పెట్టేందుకు స్థలాన్ని రాయదుర్గం సీఐ వెంకటరమణ పరిశీలించారు. కణేకల్లు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానం నందు టపాసులు దుకాణాలు పెట్టేందుకు పర్మిషన్ పొందిన దుకాణాలకు స్థలాన్ని పరిశీలించి మంజూరు చేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ హైస్కూల్ గ్రౌండ్‌లో టపాసులు దుకాణాలు పెట్టేందుకు ప్రధానోపాధ్యాయులతో అనుమతులు తీసుకొని జిల్లా కలెకన్టర్ కార్యాలయముచే గుర్తింపు పొందిన దుకాణాలకు స్థలాన్ని చూపించడం జరిగిందన్నారు. దుకాణం పెట్టుకున్న వారు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్తగా ఇసుక నీళ్లు ఆక్సిజన్ దగ్గరలో పెట్టుకోవాలని సూచించారు. అలాగే టపాసులు దుకాణాలు దగ్గర టపాసులు ఎవరు కాల్చకుండా తగు చర్యలు దుకాణాదారులే చూసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆర్‌ఐ చంద్రశేఖర్, విఆర్‌ఓ పవన్‌కుమార్, దుకాణాదారులు ఉదయ్‌కుమార్, హుజుపా, ఏంకోబన్నశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పథ సంచలనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-విశ్వహిందు పరిషత్ రాజేష్**

**కనేకల్లు, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



దేవరెడ్డిపల్లి రాజేష్

పథ సంచలన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాయదుర్గం విశ్వహిందు పరిశత్ అధ్యక్షులు దేవరెడ్డి పల్లి రాజేష్ రాయదుర్గం ప్రజలకు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ ఎస్ ఎస్) ను స్థాపించి 99 సంవత్సరాలుగా ప్రాంతాలు నగరాల నుండి గ్రామాలకు విస్తరించి సత్ వ్యక్తిత్వ నిర్మాణం, హిందూ ధర్మ పరిరక్షణ, సంసృతి సంప్రదాయాల పరంపరను కొనసాగిస్తూ వచ్చామన్నారు. ప్రపంచంలో అత్యంత గొప్పదైన సనాతన ధర్మ ఔనత్యాన్ని చాటిచెపుతూ హిందువులను సంఘటితం చేయడంలో అలుపెరగకుండా, నిస్వార్థంగా పనిచేస్తూ 100 సంవత్సరాలకు చేరుకుంటున్న సందరర్భంగా రేపు 27వ తేదీ ఆదివారం పథ సంచలన్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. కావున రాయదుర్గం ప్రాంతం హిందూ బంధువులందరూ ఈ పథ సంచలన్ కార్యక్రమంలో పాల్గొనడం ప్రతీ ఒక్క హిందదువుకు గర్వకారణం ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, కోశాధికారి మాదుగొండే మల్లికార్జున, బజరంగదళ్ సంయోజక్-తట్టే నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం తెదేపా నాయకులు

**తనకల్లు, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



టిడిపి సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న మండల నాయకులు

శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు తనకల్లు మండలం కొక్కంటి గ్రామం నందు బూత్ కన్వీనర్ మధుకర్ నాయుడు, గిరిధర్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమం జోరుగా ప్రారంభించిన తెదేపా నాయకులు మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలుగుదేశం పార్టీ భీమా ప్రకటించిందో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు సభ్యత్వ నమోదుస్తూ అయ్యేవిధంగా శనివారం నుండి సభ్యత్వ నమోదు వంద రూపాయలు తీసుకొని ప్రతి ఒక్కరికి కూడా సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్క పంచాయితీలో పార్టీ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమ విజయవంతం చేసే విధంగా చురుగ్గా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, జిల్లా టిడిపి బిసిసెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ పీజీ మల్లికార్జున, బూత్ కన్వీనర్ మధుఖర్‌నాయుడు, గిరిధర్ నాయుడు, సభ్యతన్వ నమోదు కార్యక్రమానికి పక్క నియోజకవర్గం నుంచి ఆపరేటర్‌గా అజయ్‌కుమార్, హరి కూడా హాజరయ్యారు. ప్రశాంత్ నాయుడు, హోసూర్ రమణ, శంకర్‌స్వామి, శ్రీరాములు, సుబ్బిరెడ్డి, రమణ, వాల్మీకి అశోక్, పులి, మహేష్, ఆదినారాయణ, మహబూబ్ బాషా, ఇరాన్‌సాబ్, వెంకటరమణ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థి విజయానికి సైకిల్ అహుమతి...

**డి. హిరేహాళ్, అక్టోబర్ 26 ప్రభతవార్త:**



సైకిల్‌ను బహుకరిస్తున్న దృశ్యం

జిల్లా స్థాయి నెట్‌బాల్ క్రీడలో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి మొండి సోదరులు ఎంపీటీసీ మొండి మల్లికార్జున, న్యాయవాధి మొండి నాగరాజు సైకిల్ బహుమతగా అందించారు. డి. హిరేహాళ్ మండలం సోముల‌ాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రవిణ్ క్రీడా ప్రతిభకు మెచ్చిన ఈ బ్రదర్స్ చిరు కానుకగా సైకిల్ వితరణ చేశారు. ఈ నేపథ్యంలో సోదరులు మాట్లాడుతూ విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, జన్మభూమికి, గురువులకు పెరు ప్రతిష్టలు సాధించి మన్నలను పొందాలని వారు తెలిపారు. ఇది మా కోరిక మేరకు ఒక చిరు కానుకగా అరు కోట్ల ఆంధ్రుల గుండె చప్పుడు సైకిల్‌ను అందించడం జరిగిందని, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని మొండి సోదరులు విద్యార్థికి సూచించారు. విద్యార్థిని అటు క్రీడల్లోను ఇటు విద్యలోనూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్న తలంపుతో ప్రోత్సహించేందుకు ఈ చిరు కానుక సైకిల్ బహుమతిగా అందించడం జరిగిందని వారు తెలిపారు.

## పంట రుణాలు తీసుకున్న రైతులు

**- భీమా ప్రీమియం రైతులే చెల్లించాలి : వ్యవసాయ అధికారి ఉదయ్**

**చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ఈ సంవత్సరం రబి సీజన్ నుంచి పంటల భీమా వర్తింపు కోసం రైతుల నిర్దేశించిన ప్రీమియం రైతులే చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి ఉదయ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఈ ఏడాది రబి సీజన్‌లో బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకునే రైతులు తప్పనిసరిగా బా ్యంకు ద్వారా ప్రీమియం కట్టాలి, మిగిలిన రైతులు మీసేవ లేదా ఇన్సురెన్స్ కంపెనీ ద్వారా ఎస్‌ఐసి ద్వారా ప్రీమియం చెల్లించాలన్నారు. బీమా ప్రీమియం చెల్లించే రైతులు ఆధారు భూమి వివరాలు వన్ బి పంట సాగు ధ్రువీకరణ పత్రం ఫోన్ నెంబర్ ఆధార్ లింక్ బ్యాంక్ అకౌంట్ నెంబర్లను బ్యాంకు లేదా మీసేవ కేంద్రాల్లో ఇవ్వాలన్నారు. జిల్లాల దిగుబడి ఆధారిత పంటల బీమా కింద పప్పు సెనగ పంటలకు గ్రామ యూనిట్‌గా వరి జొన్న మొక్కజొన్న పంటలను మండల యూనిట్‌గా ఇచ్చారు. వరి మినహా మిగతా పంటలకు డిసెంబర్ 15వ తేదిలోగా ప్రీమియం చెల్లించాలి, వరికి డిసెంబర్ నెల ఆఖరు దాక గడువు ఉంది. పప్పు శెనగకు హెక్టారుకు 1125లో వరికి 1575 రూపాయలు జొన్నకు 788 రూపాయలు మొక్క జొన్నకు 1313 రూపాయలు వేరుశనగకు 1200 రూపాయలు ప్రీమియం చెల్లించాలి, వాతావరణ భీమా కింద టమోటా ఎంపిక చేశారు. టమోటాకు హెక్టారుకు 4వేలు ప్రీమియం ప్రకారం డిసెంబర్ 15లోగా చెల్లించాలి, ప్రీమియం చెల్లించిన రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు రైతు సేవ కేంద్రాల ద్వారా ఈ పంట నమోదు చేయాలని తెలియజేశారు.

## జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవడంపై సదస్సు



శిక్షణ ఇస్తున్న దృశ్యం

**హిందూపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శనివారం శేఖర్ ట్యూషన్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒత్తిడిని జయించడం ఎలా అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఉచితంగా సెమినార్ క్లాసులు నిర్వహించారు. జెఎస్‌పి రాజ్ హైదరాబాద్ వారి చేత విద్యార్థులకు అద్భుతమైన జ్ఞాపకశక్తి ఎలా పెంచుకోవాలనే ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులకు సూపర్‌స్పీడ్ మ్యాత్స్ టిప్స్, పవర్ఫుల్ మెమోరీ సీక్రెట్, హౌ టు ఫోకస్ ఆన్ స్టడీస్, వాల్యూ ఆఫ్ పేరెంట్స్ అనే ఐదు అంశాలపై విద్యార్థులకు వివరించారు. అలాగే యండమూరి వీరేంద్రనాథ్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేకంగా వ్రాసిన నూర్ టిప్పులు గెట్ టాప్ ర్యాంక్ అనే పుస్తకాన్ని విద్యార్థులకు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి జిల్లా నూతన ఇన్‌చార్జి డిఈఓ గా కిష్టప్ప బాధ్యతలు స్వీకరణ

**కొత్తచెరువు అక్టోబర్ 26 ప్రభాతవార్త**



పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ఇన్చార్జి డిఈఓ కిష్టప్ప

శ్రీసత్యసాయి జిల్లా ఇన్చార్జి డిఈఓ గా కిష్టప్ప శనివారం బాధ్యతలు స్వీకరించారు. కడప జిల్లా ప్రొద్దుటూరు డిప్యూటీ డీఈఓ గా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీల్లో భాగంగా సత్యసాయి జిల్లా ఇన్చార్జి డిఈఓగా శనివారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ఉమ్మడి జిల్లాలోని విద్యాశాఖలో పలు పదవులలో పనిచేసిన అనుభవం అన్నారు. గతంలో అనంతపురం ఏడిగా. చిత్తూరు కడప జిల్లాల్లో ఉప విద్యాశాఖ అధికారిగా పనిచేశానన్నారు. సాధారణ ఉద్యోగి నుండి ఇంతటి పెద్ద పదవికి రావడం నా పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు. విద్యాశాఖలో అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి కృషి చేయాలన్నారు. అనంతరం పుష్పగుచ్చాలు, శాలువాలతో కార్యలయ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ కార్యలయ సిబ్బందితో పాలు, పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే టిడిపికు మూల స్తంభాలు

**- ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను తీసుకున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి

రాష్ట్రంలో కార్యకర్తలే తెలుగుదేశంపార్టీకి మూల స్తంభాలని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. శనివారం ఉదయం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి అనంతరం మండలాల వారిగా టిడిపి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. టిడిపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన గంటలోపే 400 మందికిపైగా టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ.. గతంలో తెలుగుదేశం పార్టీ ఆదేశించిన భవిష్యత్తు గ్యారెంటీ, ఇదేమి కర్మ, హౌస్ ఓల్డ్ మ్యాప్, ఓటర్ వెరిఫికేషన్ అన్ని కార్యక్రమాలు మడకశిర నియోజకవర్గం మ ఒదటి నుంచి పది స్థానాల్లో నిలిచింది. అదే విధంగా సభ్యత్వ నమోదు ప్రక్రియలో కూడా మొదటి నుంచి పది స్థానం లోపే ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్లు దాసిరెడ్డి, గణేష్, లక్ష్మినారాయణ, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, కౌన్సిలర్ ఉమాశంకర్, కార్యదర్శిలు, క్లస్టర్ యూనిట్ బూత్‌ఇన్‌చార్జ్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఆధ్వర్యంలో పంటల భీమా పై అవగాహన.

**పుట్టపర్తి టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త ప్రతినిది.**

రబీ సీపన్ వరి, వేరుశనగ, టమాటో పంటలకు సంబంధించి రబీ 2024-25 సంవత్సరానకికి రైతులతో పంట భీమా చేయించాలని, వరికి డిసెంబర్ నెల ఆఖరిలోపు వేరువనగ, మరియు టమాటోకు డిసెంబర్ 15లోపు నమోదు చేసుకునేలా చేయాలని జిల్లాలోని అందరూ సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ ఉద్యాన శాఖల అధికారులు, గణాంకశాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి, వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పంటల భీమా పథకం గురించి ప్రీమియం వివరాలు, కట్టె విధానం, ఇన్సూరెన్స్ అమలు చేసే కంపెనీల గురించి తెలిపారు. ఋణం తీసుకునే రైతులు సచివాలయంలో కానీ, మీసేవా కేంద్రం ద్వారా, పోస్ట్ ఆఫీసులో జాతీయ పంటలు భీమా పోర్టల్ ద్వారా కానీ ప్రీమియం చెల్లిచంచ్చని చెప్పారు. ఎకరాకు వారి పంటకు 630 రూ, వేరు శనగకు 480 రూ, టమాటా కు 1600 రూ చొప్పున చెల్లించెలా తెలిపారు. ఈ రబీ నుండి 2019 ముందు నాటి పంటల బీమా విధానమే అమలులో ఉంటుందని, ఇందులో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా ( పిఎమ్‌ఎఫ్‌బివై) మరియు సవరించిన వాతావరణ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిసిఆర్సీ కార్డుదారులు కూడా ఈ పథకంలో చేరవచ్చునని తెలిపారు. పంట రుణాలు తీసుకునే సమయంలలో ప్రీమియం డబ్బును బ్యాంకులో మినహాయించుకునేలా రైతులు అంగీకారం తెలుపవచ్చునని, రుణాలు తీసుకుని వాళ్ళు విడిగా కూడా డబ్బును చెలల్లించవచ్చునని జిల్ల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై.వి సుబ్బారావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా ప్రణాళిక అధికారి విజయ్‌కుమార్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

## ప్రజాపక్షం టిడిపి లక్ష్యం

**- టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్**



కార్యకర్తలకు పార్టీ సభ్యత్వాన్ని అందజేస్తున్న ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ప్రజాపక్షం టిడిపి లక్ష్యం అని ఆ పార్టీ ఇన్‌చార్జ్ గుంతకల్లు ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించిన గుమ్మనూరు ఈశ్వర్ కార్య కర్తలకు పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. టిడిపి శాశ్విత సభ్యత్వం రూ.లక్ష కాగా రూ.100తో సాధారణ సభ్య త్వం తీసుకున్న వారికి గతంతో రూ.2 లక్షల ప్రమాద బీమా ఉండగా ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచిన అధినేత చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ కార్యకర్తల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకెళ్తున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు సాధిస్తున్న ప్రగతికి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి న బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, నగరపంచాయితీ మాజీ చైర్మన్ గౌసుపీర, మాజీ ఎంపిటిసి సభ్యులు జింకల సంజీవకుమార్, మైనార్టీ కన్వీనర్ కొట్టం మాలిక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ, నాయకులు బొమ్మామోహన్, గాదిలింగగౌడ్, మహబూబ్‌బాషా, పల్లె శ్రీనివాసులు, కాయల మహేష్, శ్రీరాములు, కుమార్, తిమ్మప్ప, లక్ష్మినారాయణ, జనసేన పార్టీ అధ్యక్షులు ధనుంజయ, కూటమి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం నిర్వాకంతో సువర్ణ అవకాశాన్ని కోల్పోయిన విద్యార్థిని

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



కె.కీర్తి

పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం నియంతృత్వ పోకడలతో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయింది ఓ క్రీడాకారిణి వివరాల్లోకి వెళితే.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాదర్‌పేటలో 10వ తరగతి చదువుతున్న కె.కీర్తి అనే విద్యార్థిని ఈ నెల 21న అనంతపురంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన బాస్కెట్‌బాల్ అండర్-17 బాలికల జిల్లా జట్టులో ఎంపికలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన జిల్లా జట్టు ఈ నెల 26వ తేది నుంచి 28వ తేది వరకు వెస్ట్ గోదావరి జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనాల్సి ఉంది. కె.కీర్తి తల్లిదండ్రులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు వెళ్లేందుకు అంగీకారం తెలిసినా కూడా, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పోటీల్లో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వనందున కీర్తి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే సువర్ణ అవకాశాన్ని కోల్పోవడం జరిగింది. వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను సహకారంతో విద్యార్థులను క్రీడాపోటీలలో పాల్గొనే విధంగా బాగా తర్ఫీదు ఇచ్చిన తర్వాత ఈ విధంగా జరగడం చాలా బాధపడాల్సిన విషయం. ఇటువంటి ఉపాధ్యాయులపైన చర్యలు తీసుకుని భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడ కూడా ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎపిఎస్‌ఎపిఇ అసోషియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఎన్.కేశవమూర్తి, కె.శ్రీనివాసులు, సునీత, రాష్ట్ర సంఘ బాధ్యులు, కె.నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, ఆంజినేయులు తెలియజేశారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి రాష్ట్ర ఎస్‌జిఎఫ్ కార్యదర్శికి, కమిషనర్‌కి ఫజ్యాదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

**నార్పల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ప్రతి కార్యకర్తకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని, టిడిపి నాయకులు ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, బండారు లీలావతి పేర్కొన్నారు. శనివారం నార్పల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలోవారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్యకర్తలకు ఏ ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశ్యంతోనే నారా చంద్రబాబునాయుడు 2 లక్షలు ఉన్న ఇన్సురెన్స్ సౌకర్యాన్ని 5 లక్షలకు పెంచుతూ చనిపోయిన వారికి మట్టి ఖర్చులకు 10వేలు అందిస్తున్నట్లువారు తెలిపారు. సంక్షేమ పథకాలలో ప్రత్యేక చొరవ తీసుకుని వారికి అధిక ప్రాధాన్యత కల్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాయి, ఆలం వెంకట నర్సనాయుడు, ఆకులబాబు, వెంకటేశ్వరనాయుడు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కార్మిక చట్టా సవరణలు నిలుపుదల చేయాలి





మాట్లాడుతున్న ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ సమస్యలు వెంటనే పరిష్కరించానలి ఎఐటియుసి జిల్లాప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఎఐటియుసి నగర సమితి సమావేశ నగర అధ్యక్షులు చిరంజీవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె.రాజారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్ హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం కార్మిక లేబర్ కోడ్లను రద్దు చేసి కార ఇమక చట్టాలు కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి డీడనాడి విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కానివ్వకుండా అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వికె.కృష్ణుడు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, కోశాధికారి శివకృష్ణ, ఉపాధ్యక్షులు అక్బర్ వలి, నాగేంద్రబాబు, వెంకటేష్, నగర సహాయ కార్యదర్శిలు వేణుగోపాల్; నారాయణ, వెంకటేష్, జిల్లా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఈశ్వరయ్య సస్పెండ్ చేయాలి

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

నగరంలో ఐటిఐ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఈశ్వరయ్య సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు గనేష్ సోము మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ప్రభుత్వ ఐటి కళాశాలలో ఫిట్టర్ కోర్సు బాధ్యత చూస్తున్నటువంటి ఈశ్వరయ్య కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు హాజరు శాతం తక్కువ ఉందని డబ్బులు డిమాండ్ చేయడం జరుగుతోందని, అదే విధంగా విద్యార్థుల తల్లి దండ్రుల వద్ద నుంచి ఎల్ఐసి పాలసీలు కట్టాలని ఒత్తిడి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఈశ్వరయ్యను సస్పెండ్ చేయా లని ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరు, సాయి, విజయ్, రాజేష్, స్వామి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలవైపు వెళ్లేలా ప్రోత్సహించండి

**- ఎస్కేయూ ఇంటర్-కళాశాలలో టోర్నమెంట్ ప్రారంభంలో ఎమ్మెల్యే**



క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రీడల వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో శనివారం ఎస్కేయూ ఇంటర్ కళాశాల టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో ఆయన గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులందరినీ పరిచయం చేసుకున్నారు. టోర్నమెంట్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే అవసరమని అభిప్రాయ పడ్డారు. ఇతర దేశాల్లో క్రీడలకు చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు.

## రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**శింగనమల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నాయినపల్లి క్రాస్ వద్ద శనివారం కారు-లారీ ఢీ కొన్న సంఘటనలో ఇస్కాన్‌కు చెందిన ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశ్వారు. ఈ సందర్భంగా ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ దైవ భోధనకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరగడం చాలా బాధకరమని వారి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి పవిత్రమైన ఆత్మలకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనో ధైర్యాన్ని అందించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశ్వారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో కోర్టు తీర్పు హర్షనీయం

**- విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న**

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 26 ప్రభావార్త**



పెద్దన్న

కర్ణాటక రాష్ట్రం కొప్పల్ జిల్లామరకుంబలో గత 2014 ఆగస్టు 28 సంవత్సరంలో దళితులపై అగ్రవర్ణకులస్తులు దాడి చేయడం జర ఇగిందని ఆ దాడిలో దళితులు గాయపడటం జరిగిందని దీనిపై దళితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి పోలీస్ సిబ్బంది కేసు పూర్వపరాలు పరిశీలించి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి కోర్టుకు పంపించడం జరిగిందని కోర్టులో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి దళితులపై అగ్రవర్ణ కులస్తులు చేసిన దాడి నిజమేనని కోర్టు తీర్పు 98 మందికి జీవిత ఖైదులుగా నిర్ధారణ చేస్తూ శిక్ష విధించడం హర్షించదగ్గ విషయమని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో శిక్షలు విధించినట్లుగానే దళితులపై దేశంలో ఎక్కడ దాడి జరిగినటువంటి శిక్షలు అమలు చేస్తే దళితులపై దాడులు జరిగే అవకాశాలు ఉండవని వీటిని తక్షణమే అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తే ఎక్కడ దాడులు జరిగే అవకాశాలు ఉండవని వీటిపైన దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కేసులపై దళితులకు ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఆయన దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత దిగ్భ్రాంతి



బాధితకుటుంబాలను పరామర్శిస్తున్న పరిటాల సునీత

**శింగనమల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కారు-లారీ ఢీ కొన్న సంఘటనలో ఆరు మంది మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందని ఆమె అన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను పరిశీలించి, కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మృతుల కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. వ్యక్తిగతంగా తన వంతు సహాయంగా లక్ష రూపాయలు అందజేశారు. పోస్టు మార్టం పూర్తి కావడానికి ఆదివారం మధ్యాహ్నం అవుతుందని వైద్యులు చెప్పగా ఆమె వెంటనే జిల్లాకలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్‌లతో మాట్లాడారు. దీనిని ప్రత్యేక పరిస్థితిగా పరిగణించి ఇవాళ రాత్రికి పోస్టుమార్టం పూర్తి చేయాలని వారిని కోరారు. అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత శనివారం అర్ధరాత్రికి పోస్టుమార్టం పూర్తయ్యేలా వైద్యులను సన్నద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. చిన్న వయస్సులోనే ఇలా దైవచింతనలో ఉంటూ వారు ప్రశాంత జీవితం సాగించేవారు ఇలా హఠాత్తుగా రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఆవేదనకు అంతులేకుండా పోయిందన్నారు. ఇందులో నలుగురికి వివాహం కూడా కాలేదని, మిగిలిన వారు కూడా చిన్న వయసు వారే క ఆవడం మరింత బాధాకరమన్నారు. కచ్చితంగా వీరి కుటుంబాలను ఆదుకునే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిహారం వచ్చేలా చూస్తామని పరిటాల సునీత అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల హామీలపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

**అనంతపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య అధ్యక్షతన శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు టీడీపి జనసేన బిజెపి కూటమి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. కూటమి మేనిఫెస్టో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతోపాటు ఇతర సంక్షేమ పథకాలు హామీలపై దృష్టి సారించాలని సూచించారు. నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేయడానికి తప్పు పట్టారు. కేంద్రం ఇచ్చే నిధులు పార్లమెంట్ స్థానాల కోసం జనాభా పెంచుకోమని కోరడం ఏమిటని, ఇది చాలా హాస్యాస్పదమన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డ్వామా పీడీ

**ఆత్మకూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ఆత్మకూరులో సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డ్వామా పిడి,సిబ్బంది

మండలంలో అమలు పరుస్తున్న ఉపాధి హామీ పనులను డ్వామా పీడీ సలీం భాషా పరిశీలించారు. శనివారం మండలం లోని తలుపూరు, వడ్డిపల్లి, ఆత్మకూరు గ్రామాలల్లో డ్వామా పీడీ సలీం భాషా పర్యటిస్తూ పల్లె పండుగ కార్యక్రమంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. తలుపూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనా మామిడి మొక్కల పెంపకంను పరిశీలిస్తూ రైతుల పొలంలో మామిడి మొక్కలను నాటారు. ఉపాధి హామీ పనులకు వచ్చిన కూలీల హాజరుపట్టికను తనిఖీ చేశారు. ఆత్మకూరులో ఉపాధి హామీ పథకంగా ద్వారా మంజూరైనా సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను, పశువుల షెడ్ల నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యత గల రోడ్లను వేయాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ఎక్కువ కాలం నాణ్యతంగా ఉండే విధంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం ద్వారా సీసీరోడ్లు, సిమెంట్ కాలువల నిర్మాణం కోసం 2 కోట్ల 50 లక్షలు, ఇతర అభివృద్ధి పనులు కూడా రెండు కోట్ల 50 లక్షలుతో పనులు జరుగుతున్నాయన్నారు. వీటిని డిసెంబర్ నెలలోగా పూర్తి చేయాలని, సంక్రాంతి పండుగ లోగా ప్రారంభోత్సవాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మి నరసింహా, ఈఈ భాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్‌లు పుష్పాంజలి, నాగార్జున, ప్రతాప్, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు ఎర్రిస్వామి, బొమ్మయ్య, టిడిపి నాయకులు అక్కులప్ప, రామదాసు, అద్దెప్ప, హైస్కూల్ విద్యా కమిటీ చైర్మెన్ మండల బొమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ కుటుంబానికి ఆర్థిక సహాయం



శీనా నాయక్ భార్యకు చెక్కును అందజేస్తున్న డిఐజి విజయలక్ష్మి, డిఆర్ భార్గవ్, జిల్లా అధ్యక్షులు షామీర్ బాషా



హాజరైన సబ్ రిజిస్ట్రార్లు, ఉద్యోగులు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

నగరంలోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో శనివారం సాయంత్రం డిఐజి విజయలక్ష్మి, డిఆర్ భార్గవ్ చేతులు మీదుగా ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన బుక్కపట్నం ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ (సీనియర్ అసిస్టెంట్) శీనా నాయక్ కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును ఆయన భార్య సుజాత బాయికు అందజేశారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ...శీనా నాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలనే మంచి మనసుతో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఉద్యోగుల అసోసియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షులు షమీర్ బాషా ఆధ్వర్యంలో ఉద్యోగులు అంతా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. అతి త్వరలోనే ఆ కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వబోతున్నామన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షమీర్ బాషా మాట్లాడుతూ...తమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు అంతా ఒక కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి ఉంటున్నామని, అలాంటి కుటుంబ సభ్యుడు అయిన శీనా నాయక్ తమ మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి అతి త్వరలోనే ఉన్నతాధికారులు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కూడా ఇవ్వబోతున్నారన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి సహాయ నిధికి కూడా సంఘం ఆధ్వర్యంలో రూ.3.5 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. వివిధ కారణాలతో సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగుల సస్పెన్షన్‌లను సంఘం ఆధ్వర్యంలో ఎత్తివేయిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సంక్షేమం కోసమే అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్లు బసవరాజు, హనుమనాయక్, వెంకట నాయుడు, రాధా రమణ, యూనుష్, రామలక్ష్మిలతో పాటు ఇతర సబ్ రిజిస్ట్రార్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష మందితో పార్టీ సభ్యత్వ నమోదు చేయిస్తాం

**- సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



టిడిపి సభ్యత్వం నమోదు చేయిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

నెల రోజుల్లో లక్ష మందితో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 35వ డివిజన్‌లోని మంగళవారి కాలనీలో ఇన్‌చార్జ్ రాజారావు, 29వ డివిజన్ మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ ఆధ్వర్యంలో సాయినగర్‌లలో రాజారావు, 29వ డివిజన్ మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ ఆధ్వర్యంలో సాయినగర్‌లలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిశీలకులు లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా అనంతపురం నగరాన్ని తీసుకున్నారని 10 రోజుల క్రితం ఇక్కడ సభ్యత్వం నమోదు ప్రారంభమైందన్నారు. ఇప్పటికే 10 వేలమంది సభ్యత్వం తీసుసుకున్నారన్నారు. నారాలోకేష్ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, గతంలో వంద రూపాయలు చెల్లిస్తే 2 లక్షల వరకు బీమా ఉండేదని, ఇప్పుడు ఐదు లక్షల రపాయలు వరకు పెంచారన్నారు. అంతే కాకుండా కుటుంబ పెద్ద నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు వారి పిల్లలు, చదువులు అలాగే ఉద్యోగాల కల్పన కూడా పార్టీ బాధ్యత తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, గాజుల ఆదెన్న, రాయల్ మురళీ, టిడిపి రాష్ట్ర నాయకులు సుధాకర్‌నాయుడు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి సీనియర్ నాయకుడు నారాయణస్వామి యాదవ్, టిడిపి మైనార్టీ నాయకుడు మున్వర్, తెలుగు యువత నాయకుడు నెట్టెం బాలకృష్ణ, టిడిపి నగర కార్యదర్శి సుధాకర్‌నాయుడు, తెలుగు దేశం పార్టీ నాయకులు బళ్లారి గోపాల్, సరిపూటి శ్రీకాంత్, సిరిశాల రాంబాబు, కాకర్ల ఆదినారాయణ, టైలర్ శీనా, మణిరవి, కడియాల కొండన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

రూరల్ పరిధిలోని ఆర్‌టిఒ కార్యాలయం వెనుక సపోట తోటలో జూదమాడుతున్న వారిని శనివారం అరెస్ట్ చేసినట్లు సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి జూదమాడుతున్న మంజుల చౌదయ్య, శివారెడ్డి, బాబాపీరా, చంద్రహాస్, ఇండ్ల రమేష్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 44,600 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ ధరణిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

**- పాముురాయి టిడిపి నాయకుడు రాయల్ విశ్వనాథ్**

**అనంతపురం రూరల్, అక్టోబర్26ప్రభాతవార్త:**



పార్టీ సభ్యత్వ నమోదును ఎమ్మెల్యే పరిటాల సునీతకు చూపుతున్న రాయల్ విశ్వనాథ్

అనంత రూరల్ మండలంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బాధ్యతగా తీసుకుని పార్టీ సభ్యత్వంను చేయించాలని సోమలదొడ్డి గ్రామ పంచాయితీ పాముురాయి టిడిపి నాయకుడు రాయల్ విశ్వనాథ్ తెలిపారు. శనివారం టిడిపి పార్టీ మొదటీ రోజు సభ్యత్వ నమోదులో భాగంగా ఆయన తను తన కుటుంబ సభ్యులతో పార్టీ సభ్యత్వంను నమోదు చేసుకుని వాటిని ఎమ్మెల్యే పరిటాల సునీతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ ఉంటేనే మన అందరం ఉన్నామని ఆ విషయాని ప్రతి నాయకుడు, కార్యకర్త గుర్తు చేసుకుని బాధ్యతతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించి ప్రతి ఒక్కరూతో సభ్యత్వంను చేయించాలన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీత హైమాస్ లేట్లు వెలిగే విధంగా అధికారులతో మాట్లాడాలి

**- రాచానపల్లి,కొడిమి గ్రామాల ప్రజలు విజ్ఞప్తి**

**అనంతపురం రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



రాచానపల్లి సమీపంలో వెలగని హైమాస్ లేట్లు

అనంత నగరం నుంచి ఉరవకొండ, బళ్ళారి పోవు జాతీయ రహదారి అనంత రూరల్ రాచానపల్లి, కొడిమి సమీపంలో రోడ్డు మధ్యలో ఉన్న హైమాస్ లేట్లు గత నాలుగు సంవత్సరాలుగా వెలడంలేదని, ఈ లేట్లు వెలగకపోవడంతో వాహనదారులు రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనడంతో పాటు అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కావున రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హైవే కాంట్రాక్టర్స్‌తోను, అదే విధంగా అధికారులతో మాట్లాడి హైమాస్ లేట్లును రిపేరి చేయించి లేట్స్ వెలిగేలా చర్యలు తీసుకోవాలని రాచానపల్లి, కొడిమి గ్రామాల ప్రజలుగా విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

## ప్రారంభమైన టిడిపి సభ్యత్వ నమోదు



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**కూడేరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు మండలంలోని అంతరగంగ గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుందారపు శ్రీధర్‌చౌదరి, మండల కన్వీనర్ మురళీ, మ ఆజీ ఎంపిపి వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభ్యత్వ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీధర్‌చౌదరి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రుసుము ఒక రూపాయి నుంచి ఆరంభమై నేడు 100 రూపాయలకు చేరిందని, టిడిపి మెంబర్‌షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందని చెప్పారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద భీమా తీసుకొచ్చిన తొలి పార్టీ టిడిపి అని చెప్పారు. గతంలో టిడిపి సభ్యత్వం తీసుకుంటే రూ.2 లక్షలు, ప్రస్తుతం తీసుకుంటే 5 లక్షలకు పెంచారన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు సహజ మరణం చెందినట్లైతే మట్టి ఖర్చులకు 10వేలు తక్షణమే వారి కుటుంబ సభ్యులకు టీడీపీ పార్టీ అందిస్తుందని చెప్పారు. గత సభ్యత్వ కార్యక్రమం నుంచి ఇప్పటి వరకు రూ.120 కోట్లను టీడీపీ కార్యకర్తల కోసం ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు క ష్టపడి కూడేరు మ ండలంలో 90 శాతం సభ్యత్వ నమోదు చేయించిన విషయం గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శివయ్య, క్లస్టర్ ప్రసాద్, మండల నాయకులు జయప్రకాష్ గౌడ్, పుట్టా నరేష్, బొమ్మయ్య, బాట వెంకటేష్, శ్రీధర్, ఎంఎం హళ్లి రాజు, కూడేరు సర్పంచు లలితమ్మ, అంతరంగ నాయకులు సత్యన్న, గుండం ఓబులేసు, బాలన్న, చంద్రన్న, విశ్వనాథ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



సభ్యత్వ నమోదు చూపుతున్న ఎమ్మెల్యే, నాయకులు

**రాప్తాడు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

తేదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలి, మొబైల్‌ఫోన్లు, కంప్యూటర్ ద్వారా వాట్సాప్, టెలిగ్రామ్ లింక్స్ ద్వారా కొత్త సభ్యత్వం తీసుకోవచ్చుని లేదా పాత సభ్యత్వం రెన్యూవల్ చేసుకోవచ్చుని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే శనివారం పార్టీ నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో వంద రూపాయలు చెల్లిస్తే 2 లక్షల వరకు బీమా ఉండేదని, ఇప్పుడు ఐదు లక్షల రూ పాయలు వరకు పెంచారన్నారు. ఇంటి పెద్ద మరణిస్తే తక్షణ సాయం కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాణిజ్యోత్సవం 2కె24

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

స్థానిక యస్‌వి డిగ్రీ, పిజి కళాశాలలో రాష్ట్రస్థాయి కామర్స్, మేనేజ్‌మెంట్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా.సి.సోమశేఖర్‌రెడ్డి హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యోగాలను అందించడంలో, ఆవిష్కరణను నడపడంలో వాణిజ్యం ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏవి.ప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఏఓ శ్రీనాథ్, కన్వీనర్ డా.టి.వినయ్‌కుమార్, కామర్స్, మేనేజ్‌మెంట్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, PENUJURI SIREESHA (Old Name) W/o DASA SANTHOSH ESWAR residing at 4-2-51, SDGS COLLEGE ROAD, NANEPPA NAGAR, SATYA SAI (DT). Changing my name from PENUJURI SIREESHA(Old Name) to DASA (SURNAME) SIREESHA ESWAR (Given Name) as New Name. Hence forth I'm being called as DASA SIREESHA ESWAR for all purposes.

# పార్టీ ఉంటేనే మనం ఉన్నాం.. అది మర్చి పోవద్దు

- సభ్యత్వ నమోదు చేయించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత




మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత , సభ్యత్వ నమోదును నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో**

పార్టీ ఉంటేనే మనం ఉన్నామని, నేను ఎమ్మెల్యేగా గెలిచినా మీకు గ్రామాల్లో నాయకులుగా గుర్తింపు ఉన్నా అది పార్టీ వలనేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు క ఒల్లకుంట అంజినప్ప, కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. పార్టీ ముఖ్య నాయకులతోపాటు ఎమ్మెల్యే పరిటాల సునీత, పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప సభ్యత్వ నమోదు రెవెన్యూ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఏడాది నియోజకవర్గంలో 38 వేల మందితో పార్టీ సభ్యత్వ నమోదు చేయించామని, ఆ రోజే మన గెలుపు ఖాయమైందన్నారు. ఈ ఏడాది 80వేల మంది సభ్యత్వ నమోదు తీసుకునేలా చూడాలన్నారు. ఇది కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్‌లు, బూత్ కన్వీనర్ల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యకర్తలకు ఏ ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశ్యంతోనే నారా చంద్రబాబునాయుడు 2 లక్షలు ఉన్న ఇన్సురెన్స్ సౌకర్యాన్ని 5 లక్షలకు పెంచుతూ చనిపోయిన వారికి మట్టి ఖర్చులకు 10వేలు అందిస్తున్నట్లువారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ కార్డే టిడిపి కుటుంబ సభ్యులకు కొండంత భరోసా - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




సభ్యత్వ నమోదు చేయిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సభ్యత్వ నమోదును చూపుతున్న టిడిపి నాయకులు

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 26 ప్రభాతవవార్త**

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుతో కార్యకర్తలు కుటుంబాలకు కొండంత భరోసా కల్పిస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని 29వ డివిజన్ సాయినగర్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి టిడిపి జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణ స్వామి యాదవ్ పరిశీలకులు లక్ష్మినారాయణతో కలసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టిడిపి సభ్యత్వం ఉంటేనే పార్టీలో ప్రభుత్వంలో పదవులు వస్తాయని పేర్కొన్నారు. సభ్యత్వ కార్డు ఉండి ప్రమాద వశాత్తు మరణిస్తే వారికి 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా సౌకర్యం ఉంటుందని అన్నారు. తొలిరోజు 500 మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్నారన్నారు. నియోజకవర్గంలో 50వేల సభ్యత్వాలు తగ్గకుండా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదినారాయణ, సుధాకర్‌నాయుడు, రాయల్ మురళీ, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మి ప్రసాద్, గాజుల ఆదెన్న, మాజీ కోఆప్షన్ సభ్యులు మున్వర్, కృష్ణకుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చొరవతో మడకశిర జాతీయ రహదారి మంజూరుకు మోక్షం

- వాణిజ్య రవాణాకు కేంద్ర బిందువుగా మారనున్న మడకశిర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిరటౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

పుట్టపర్తి మండలం జగరాజుపల్లి బైపాస్ నుంచి, పెనుకొండ, చేరుకూరు, ముర్రాయనపల్లి, మడకశిర, జమ్మలబండ, కుమ్మరణాగేపల్లి, అల్దహళ్లి, హలుకూరు, అమరాపురం, కర్ణాటక రాష్ట్రం ధర్మపురం, చిల్లహళ్లి, మస్కల్ బైపాస్‌ల నుంచి హిరియూరుకు జాతీయ రహదారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవ చూపడం హర్షించ దగ్గ విషయం అని ఎమ్మెల్యే రాజు, మాజీఎమ్మెల్సీ గుండుమలతిప్పేస్వామి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమావేశంలో మాట్లాడుతూ.. పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మడకశిర మండలం గుండుమలకు వచ్చినముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రహదారులపై అందించిన వినతులపై స్పందించారన్నారు. ఇందులో భాగంగా కర్ణాటక రాష్ట్రం హిరియూరు నుంచి మడకశిర మీదుగా పుట్టపర్తి మండలం జగరాజుపలపల్లి వరకు జాతీయ రమదారి ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో జాతీయ రహదారి అధికారులు సర్వే చేసి కేంద్రానికి నివేదిక పంపించారన్నారు. త్వరలోనే కేంద్ర మ ంత్రిని కలిసి జాతీయ రమదారి పనులు ప్రారంభించేలా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. మడకశిర నియోజకవర్గంలోని అన్ని మండలాలను కలిపేలా ఈ జాతీయ రమదారి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ జాతీయ రహదారి ఏర్పాటుతో మడకశిరలో అనేక పరిశ్రమలు రావడంతోపాటు, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రంలోని పెద్దపెద్ద పట్టణాలకు వాణిజ్య రవాణాకు కేంద్ర బిందువుగా మారుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్లు దాసిరెడ్డి, లక్ష్మినారాయణ, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, కౌన్సిలర్ ఉమాశంకర్, నరేష్, కన్నా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ మొదటి వారంలో స్కిల్ సెన్సస్ సర్వే ప్రారంభం

## -కలెక్టర్ టి యస్ చేతన్

- ఈ సర్వేకు ప్రతి ఒక్కరు సచివాలయ సిబ్బందికి సహకరించాలి

**శ్రీసత్యజిల్లా అక్టోబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి.**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణన ను జిల్లాలో నవంబర్ మొదటి వారంలో ప్రారంభించటం జరుతుం దని జిల్లా కలెక్టర్ టి.యస్ చేతన్ ఒక ప్రకటనలో తెలిపారు.దీనిలో భాగంగా సోమవారం జిల్లా స్థాయి శిక్షణ పుట్టపర్తిలోని పిడి డిఆర్‌డిఏ కార్యలయంలో జరిగింది.జిల్లా స్థాయిలో శిక్షణతీసుకున్న వారు మండల స్థాయిలోని సచివాలయ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.మండల స్థాయిలో మున్సి పల్ కమీషనర్,ఎంపిడిఓల ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సర్వేలో 15 నుండి 59 సంవత్సరాఅల వయస్సు గల వారి నుండి సమగ్ర డేటా ను తీసుకుంటారని,దీని ద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీకి అనుగుణంగా ఉద్యోగ అవకావాలను కల్పించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సర్వేలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు పాల్గొవటారని,ఆధార్ ఆధారిత యూనియరేటర్లు వివరాలను సేకరిస్తారని,ఓటిపిని బహిర్గతం చేసే విషయంలో ప్రజలు ఏలాంటి అపోహలకు గురి కావద్ద ని సూచించారు.నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రేత్యకంగా రూపొందించిన యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని,ఒక్కో అభ్యర్థికి 70 నుండి 80 ప్రశ్న నమోదు చేయాల్సి ఉందటుందని, ప్రజలు విద్యార్థత సర్టిఫికెట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుని ఉంటే సర్వే త్వరగా పూర్తి చేసే వీలుంటుందని కలెక్టర్ తెలిపారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం - ఎమ్మెల్యే సింధూరరెడ్డి



రామాంజినేయులు మృతదేహనికి నివాళులర్పిస్తున్న మాజిమంత్రి,ఎమ్మెల్యే పల్లె సింధూర.

**పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 26 ప్రభాతవార్త**

పుట్టపర్తి మండల పరిధిలోని నిడిమామిడి గ్రామంలో గుండె పోటుతో మృతి చెందిన చాకల రామాంజనేయులు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు.ఆమె శనివారం నిడిమామిడి గ్రామానికి వెళ్లి రామాంజనేయులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామాంజినేయులు టిడిపి కార్యకర్తగా ఉంటూ పార్టీకి చేసిన సేవ మరవలేదని తెలిపారు.రామాంజనేయులు కు భార్య ఇరువురు కుమార్తెలు ఉన్నారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా నిడిమామిడి పంచాయితీ టిడిపి నాయకులు పార్టీ కన్వీనర్ విజయ్‌కుమార్,బుగ్గపల్లి లాయర్ సుభాష్,నాగరాజు,కొట్లపల్లి టిడిపి మాజి డీలర్ ఎం నరసింహులు రామ్మోహన్ కొట్లపల్లి రామాంజినేయులు తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

# వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్పించడానికి కృషి చేస్తా

- అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ



మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అమరాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

మండలంలోని తమ్మలేపల్లి గ్రామంలో 12వ వాల్మీకి మహర్షి జయంతి వార్షికోత్సవ వేడుకలను శనివారం వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మినారాయణ, మడకశిర వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు మోహన్, రాష్ట్ర వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు జిటి అనిల్‌కుమార్, ఎంపిటిసి నగేష్, తదితరులు కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక తమ్మడే పల్లి వాల్మీకి సంఘం అధ్యక్షులు హనుమంతరాయ, నాయకులు నరసింహ మూర్తి, హనుమంతరాయ, ఏపిఒ సురేష్, శివలింగప్ప, రాజప్ప, శివానంద్, గంగాధర్, తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఎంపి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలను రామాయణంలో రచించి ప్రపంచానికి దిశా నిర్దేశం చేశారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా కృషి చేద్దామన్నా రు. వాల్మీకి కులస్తులను కర్ణాటకలో ఎస్‌టి జాబితాలో చేర్చిందని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం బిసిలుగా కొనసాగుతున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి వాల్మీకిలను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తామన్నారు. అమరావతిలో వాల్మీకుల అభివృద్ధి కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఇందులో వాల్మీకి వికాస్ కేంద్రంగా ఏర్పాటు చేసిన వాల్మీకి కులస్తులకు వివిధ నైపుణ్యంతో కూడిన శిక్షణలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. వాల్మీకి కులస్తుల దేవాలయం నిర్మాణానికి తనవంతు ఆర్థిక సాయం అందించాలని అధ్యక్షులు హనుమంతరాయ, జిటి అనిల్‌కుమార్‌లు కోరారు. దీనిపై స్పందించిన ఎంపి దేవాలయం నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సమాజ శ్రేయస్సు కొరకు అన్ని వర్గాలతో కలిసిమెలిసి వాల్మీకులు ఆదర్శంగా మెలగాలని ఎంపి పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు కూడా విద్య పట్ల ప్రత్యేక దృష్టి సారించినట్లు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హాజరైన ముఖ్యఅతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండప్ప రఘు, శివానంద్, శివలింగప్ప, నాగరాజు, పవన్, రాజన్న, నారాయణప్ప, రేవన్న, ముత్తరాజు, దాసప్ప, హనుమంతరాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ బ్యూటీ అస్థటిక్ ఐకాన్ అవార్డుకు ఎంపికైన అనంతపురం నివాసి పొన్నపురెడ్డి లక్ష్మి సరితరెడ్డి



అవార్డు అందుకుంటున్న పొన్నపురెడ్డి లక్ష్మి సరితరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో**

ప్రపంచ అత్యుత్తమ స్థాయి పరిమాణంతో కూడినటువంటి వరల్డ్ బ్యూటీ అస్థటిక్ ఐకాన్ అవార్డుకు భారతదేశం మొత్తం గర్వించ దగ్గ ప్రతిష్టాత్మకమైనటువంటి వరల్డ్ బ్యూటీ, పిఎంయు కాంగ్రెస్ ఇండియన్ ఎడిషన్‌కు 2024 చెన్నై వేదికగా పార్క్ హయాత్ హోటల్‌లో నిర్వహించినటువంటి కార్యక్రమానికి అనంతపురం జిల్లాలో పేరెన్నిక కలిగినటువంటి సియా ఎస్థటిక్ క్లీనిక్, బ్యూటీపార్లర్ యాజమాని ఎస్థటిషియన్ పొన్నపురెడ్డి లక్ష్మి సరితరెడ్డి ఈ అవార్డును దక్కించుకోవడం జరిగింది. 18, 19, 20 తేదీలలో జరిగిన డబ్ల్యూబిపిసి పోటీలలో ద బెస్ట్ ఎస్థటిషియన్ పి.లక్ష్మి సరితరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ప్రపంచస్థాయి 18 దేశాల బ్యూటీ, పిఎంయు కాంగ్రెస్ ఇండియా ఎడిషన్ 2024లో పాల్గొనటువంటి 18 దేశాల ప్రతినిధులకు అక్కడ విచ్చేసి నా నైపుణ్యాన్ని గుర్తించినటువంటి వివిధ దేశాల డబ్ల్యూబిపిసి అతిథులు అదే విధంగా అవార్డు క ఆర్యక్రమానికి ముఖ్య అతిథులైన ప్రముఖ నటుడు హీరో విశాల్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ అవార్డు వచ్చినందుకు నాకు అన్ని విధాల తోడ్పడినటువంటి జిల్లాలకు నాకుటుంబ సభ్యులకు నా క ష్టమర్ శ్రేయోభిలాషులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు.

# రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీల్లో సెమీస్ చేరిన అనంత జట్లు

**హిందూపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



అనంతపురం, ప్రకాశం జట్ల పోటీ దృశ్యం

పట్టణంలోని ఎంజిఎం క్రీడామైదానంలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ అండర్-14 టోర్నమెంట్‌లో అనంతపురం జిల్లాకు చెందిన బాల, బాలికల జట్లు సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. పోటీల్లో రెండవ రోజు బాలుర విభాగంలో చిత్తూరు. కృష్ణ, శ్రీకాకుళం, నెల్లూరు. అనంతపురం, తూర్పుగోదావరి, విశాఖపట్టణం, కడప జట్లు క్వార్టర్స్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మొదటి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ చిత్తూరు. కృష్ణ మధ్య జరగగా చిత్తూరు జట్టు 3-0 గోల్స్ తేడాతో విజయం సాధించి సెమీస్ చేరింది. రెండవ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నెల్లూరు. నశ్రీకాకుళం జట్లు తలపడగా ఇందులో ఫెలాల్టీ షూట్ అవుట్‌లో 4-3 తేడాతో శ్రీకాకుళం జట్టు విజయం సాధించి సెమీస్ చేరింది. అనంతపురం, తూర్పుగోదావరి జట్లు తలపడగా ఇందులో అనంతపురం జట్టు 4-0 తో విజయం సాధించి సెమీఫైనల్ చేరింది. నాల్గవ క్వార్టర్స్ ఫైనల్‌మ్యాచ్‌లో తూర్పుగోదావరి, విశాఖపట్టణం మధ్య జరిగిన పోటీలో విశాఖపట్టణం జట్టు 6-0 గోల్స్ తేడాతో విజయం సాధించి సెమీఫైనల్స్ చేరింది. అదేవిధంగా బాలికల విభాగంలో అనంతపురం జట్టు సెమీఫైనల్ చేరింది.

# కంబదూరు మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం- ఎమ్మెల్యే




ఆగిపోయిన పాఠశాల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే,మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కంబదూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

కంబదూరు మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని నూతిమడుగులో అర్ధాంతరంగా ఆగిపోయిన గురుకుల పాఠశాల నిర్మాణాన్ని అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పరిశీలించారు. పాఠశాల నిర్మాణం ఆగిపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ.. సమస్యను మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్లి త్వరలో పనులు పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించే ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. అనంతరం నూతిమడుగులోని పెన్నానది సమీపంలో ఉన్న బ్రిడ్జి గతంలో కురిసిన వర్షాలు దాటికి పూర్తిగా దెబ్బతిని కూలిపోయింది. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలించారు. గత ప్రభుత్వం బ్రిడ్జిని నిర్మాణం చేపట్టడంలో నిర్లక్ష్యం వహించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాత్కాలికంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పలు శాఖలకు సంబంధించిన అధికారులు ఉన్నారు.

# తిరగబడిన బతుకు బండి..!

- కూలీల ఆటోను ఢీ కొట్టిన కారు - ఒకరు మృతి..15 మందికి తీవ్రగాయాలు




రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయిన కూలీలు, ఆసుపత్రికి తరలిపోతున్న తీవ్రగాయాలపాలైన కూలీలు






ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు

**యాడికి(తాడిపత్రి), అక్టోబరు 26, ప్రభాతవార్త**



ప్రయివేటు వాహనంలో గాయపడిన కూలీల తరలింపు

అనారోగ్యంతో ఉన్న కుమారునికి వైద్యం అందించాలనే ఆతృతతో వేగంగా వాహనం నడుపుతూ అదుపు తప్పి ఆటోను ఢీకొట్టిన సంఘటన యాడికి మండల పరిధిలోని వేములపాడు జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఒక మహిళా వ్యవసాయ కూలీ మృతి చెందగా ఆటో చోదకునితో పాటు మరో 14 మంది తీవ్రగాయాలపాలయ్యారు. బాధితులు, స్థానికులు తెలిపిన మేరకు వివరాలు..యాడికి మండలం కొట్టాలపల్లికి చెందిన 15 మంది వ్యవసాయ కూలీలు బందార్లపల్లికి వ్యవసాయ పనులకు వెళ్లి 12 గంటలకు తిరుగు ప్రయాణమయ్యారు. గుత్తి-తాడిపత్రి జాతీయ రహదారి మీదుగా వస్తున్న కూలీల ఆటో వేములపాడు సమీపంలోకి చేరుకోగానే గుంతకల్లు నుంచి తాడిపత్రికి వెళుతున్న ఏపీ02 ఏకే 3132 నంబరు గల కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో ఆటోలోని కూలీలు చెల్లాచెదురుగా రోడ్డు పక్కన పడిపోయారు. కొందరికి కాళ్లు, చేతులు విరిగిపోగా, మరి కొందరికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. ఆటో శివ, దస్తగిరమ్మ, ప్రతాప్‌రెడ్డి, కళావతి, కత్తి లక్ష్మిదేవి, సుబ్బమ్మ, ఖాసీంబీ, నబీరసూల్, చిన్న రంగారెడ్డి తదితరులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఆటో కారు ఛిద్రమై పోయి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రమాద సంఘటన తెలిసి వేములపాడు, కొట్టాలపల్లిల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. క్షతగాత్రులను రెండు 108 వాహనాలల్లో తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. గాయపడిన కూలీలు ఎక్కువగా ఉండటంతో కొందరిని ప్రయివేటు వాహనంలో కూడా ఆసుపత్రికి తరలించారు. కొందరి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద ్యం కోసం తాడిపత్రి నుంచి అనంతపురానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దూదేకుల దస్తగిరమ్మ మృతి చెందింది. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కొందరు కూలీల పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఒకరి ఆతృత మరొకరి మృతికి, పదిహేను మంది ఆసుపత్రి పాలు కావడానికి కారణమైంది. హిందూపురంలోని యూనియన్ బ్యాంకు ఉద్యోగి శరత్‌కుమార్ తన భార్య, కుమారుడితో కలిసి సదరు కారులో తాడిపత్రికి వెళుతూ ఈ ప్రమాదానికి కారకుడైనట్లు బాధితులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు వివరాలు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# కార్యకర్తల సంక్షేమం, సమాజ హితం కోసం పాటుపడుతున్నది టిడిపినే..

- బాబునాయకత్వంలో పని చేయడం అదృష్టం - టిడిపి సభ్యత్వంతో పార్టీ శ్రేణులకు భరోసా
- సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట




సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ , సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కదిరి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం కదిరిపట్టణంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. ముందుగా స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ్యానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుం ట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. టిడిపి సభ్యత్వం అనేది తెలుగు జాతిలో గర్వకారణం అన్నారు. కార్యకర్త ల సంక్షేమం, సమాజ హితం కోసం పాటుపడుతున్నది టిడిపినే అన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పని చేస్తున్న పార్టీ టిడిపి అన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉన్నామన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నామని స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశాయలకు అనుగుంగా పని చేస్తామన్నారు. 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ప్రమాద వశాత్తు ఏదైనా జరిగినా రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు భీమా సౌకర్యం పెంపు హర్షించ దగ్గ విషయమన్నారు. రాష్ట్రంలోని కదిరి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని టిడిపి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పాలవల పవన్‌కు మార్‌రెడ్డి, వాల్మీకి విద్యా సంస్థల డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ మహిళా కౌన్సిల్ సభ్యులు పర్వీన్‌భాను, మున్సిపల్ కౌన్సిలర్లు ఫయాజ్, మహబూబ్‌బాషా, రంగారెడ్డి, టిడిపి నాయకులు బావుద్దీన్; కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెనుజులా వైస్ ప్రెసిడెంట్ బృందానికి స్వాగతం పలికిన అధికారులు



**పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 26 ప్రభాతవార్త**

సత్యసాయి బాబా మహాసమాధి దర్శనార్థం శనివారం వెనిజులా దేశానికి చెందిన వైస్ ప్రెసిడెంట్ రోడ్ రిల్డ్ డెల్సీ బృందం ప్రత్యేక విమానంలో సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్నారు.వారి బృందానికి శనివారం సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్,అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు,పుట్టపర్తి డిఎస్పీ,విజయ్‌కుమార్ లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

← వెనుజులా బృందానికి స్వాగతం పలుకుతున్న అడిషనల్ ఎస్పీ